# తిరుపతి - చిత్తూరు

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త






# రాహుకేతు పూజల్లో... పూల లొల్లి!

శ్రీకాళహస్తి,మే 3 ప్రభాతవార్త : శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహిస్తున్న మహిమాన్విత రాహుకేతుదోష నివారణ పూజలకు హాజరౌతున్న భక్తులు దేవస్థానం అందిస్తున్న పూజా సామగ్రిని చూసి నివ్వెరబోతున్నారు. ఇదేమి అన్యాయం అని ప్రశ్నిస్తే కాంట్రాక్టర్ గతంలో తనకు నష్టం వచ్చిందని ఇచ్చేది అంతే అని సమాధానం చెప్పటం విడ్డూరంగా ఉందని బాధితులు వాపోతున్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో భక్తుల ఆర్థిక స్థోమతను బట్టి రాహుకేతుదోష నివారణపూజా టిక్కెట్లును ఖారారు చేసారు.ఈ నేపధ్యంలో రూ.500 నుంచి రూ.5వేల వరకు పూజా టిక్కెట్లు భక్తులకు విక్రయిస్తూ వారి నుంచి సొమ్ములు వసూలు చేసుకుంటున్నారు. అయితే గతంలో పూజా సామగ్రి పూజలు పూర్తయ్యేవరకు ఉండేది. నేడు అన్ని మోసాలే అన్నట్లు మారింది. గతంలో రెండు టెంకాయలుఇచ్చే వారు. టెంకాయల సంఖ్య ఒకటికి తగ్గించారు. ఇక



రూ.5వేల రాహుకేతుదోష నివారణ పూజలకు అందిస్తున్న పూలు ఇవే

పూజలు జరిగేంతసేపు రాహుకేతువుల మీద పుష్పాలు, పసుపు కుంకుమలు వేస్తారు.ఓంనమ:శివాయః అంటూసమర్పిస్తారు. అయితే ఆలయంలో అన్ని అస్మ దీయ కాంట్రాక్టర్లకు అప్పగించారు. పూజా సామగ్రి మీద అధికారుల పర్యవేక్షణ లేదు. రూ.500ల పూజలకు ఎన్ని పువ్వులు ఇస్తారో అన్నే పూలు రూ.5వేలకు అందిస్తున్నారు. ఇదేమిటని ఆలయంలోని అధికారులను ప్రశ్నిస్తే తమకు తెలియదంటారు. కాంట్రాక్టర్‌ను అడిగితే నాకు గతంలో నష్టం వచ్చిందని సమాధానం చెప్పటం పట్ల భక్తుల్లో తీవ్ర అసంతృప్తి చోటు చేసుకుంది.

# పోస్టల్ బ్యాలెట్ కోసం... ఫెసిలిటేషన్ కేంద్రాలు

**: జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్‌కుమార్**

తిరుచానూరు, మే 3 ప్రభాతవార్త: జిల్లా వ్యాప్తంగా సార్వత్రిక ఎన్నికల్లో విధులు నిర్వర్తించే సిబ్బందికి, అత్యవసరశాఖలో పని చేసే ఉద్యోగులు, అత్యవసర సర్వీసుల శాఖలు, వీడియోగ్రాఫర్లు, డ్రైవర్లు ఎవరైతేనిర్ణీత దరఖాస్తులో గడువు లోపు ఫారం 12, 12 డీ సమర్పించిన వారు ఫెసిలిటేషన్ కేంద్రానికి వెళ్లి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని మే 5,6 తేదీల్లో వినియోగించు కోవచ్చునని కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్‌కుమార్ తెలిపారు. సార్వత్రిక ఎన్నికలు 2024కు సంబంధించి ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ వినియోగానికి సంబంధించి వారికి ఏ నియోజకవర్గంలో అయితే ఓటు ఉంటుందో ఆ నియోజకవర్గం ఫెసిలిటేషన్ సెంటర్‌లో పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం వినియోగించుకోగలరు. భారత ఎన్నికల సంఘం సవరించిన నిబంధన 18ఏ ప్రకారం పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకున్న ఉద్యోగులు తప్పని సరిగా ఫెసిలిటేషన్ కేంద్రంలోని డ్రాప్ బాక్స్‌లో తప్పని సరిగా వేయాలన్నారు.

నియోజకవర్గాల వారీగా పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్ల వివరాలు

120-గూడూరు(ఎస్సీ)- జడ్పీ బాయ్స్ హైస్కూలు గూడూరు



జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్‌కుమార్

121-సూళ్లూరుపేట(ఎస్సీ)-శ్రీవీఎస్ఎస్‌సీ ప్రభుత్వ డిగ్రీ కాలేజీ- సూళ్లూరుపేట

122-వెంకటగిరి-విశ్వోదయ ప్రభుత్వ డిగ్రీ కాలేజీ-వెంకటగిరి

166- చంద్రగిరి-శ్రీ పద్మావతి మహిళా యూనివర్సిటీ హ్యుమానిటీస్ బ్లాక్-1 తిరుపతి

167-తిరుపతి ఎస్వీ ఆర్ట్స్ కాలేజీ, తిరుపతి

168- శ్రీకాళహస్తి స్కిట్ కాలేజీ, శ్రీకాళహస్తి

169-సత్యవేడు(ఎస్సీ)-ఎంపీడీవో ఆఫీస్-సత్యవేడు

తిరుపతి జిల్లాలో ఎలెక్షన్ విధులు నిర్వహిస్తూ పోస్టల్ బ్యాలెట్‌కు దరఖాస్తు చేసు కున్న ఇతర జిల్లాల ఓటర్లుఎస్‌వీయూ క్యాంపస్ హైస్కూలు, తిరుపతిలో పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని వినియోగించు కోవచ్చునని ఇందుకు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని వినియోగించుకునేందుకు విధిగా 1. ఏపిక్ ఐడీ(ఓటరు కార్డు)2. ఆధార్‌కార్డు, ప్రభుత్వంచే జారీ చేయబడ్డ ఇతరగుర్తింపు కార్డులు3. ఎన్నికల విధులకు కేటాయిస్తూ ఇచ్చిన ఉత్తర్వుల కాపీలను తీసుకు వెళ్లాల్సి ఉంటుందని తెలిపారు.

# ద్రవిడ వర్సిటీకి ఐఎస్ఒ సర్టిఫికేషన్ గుర్తింపు

**- ఉపకులపతి ఆచార్య మధుజ్యోతి**

కుప్పం, మే 3 ప్రభాతవార్త : కుప్పం ద్రవిడ విశ్వవిద్యాలయంకు తొలిసారిగా ఇంటర్నేషనల్ అక్రిడిటేషన్ ఫెడరేషన్ నుంచి ఐఎస్ఒ సర్టిఫికేషన్ గుర్తింపు (ఐఎస్ఒ 9001-2015, 14001: 2015, 50001: 2018) పొందినట్లు వర్సిటీ ఉపకులపతి ఆచార్య కొలకలూరి మధుజ్యోతి పేర్కొన్నారు. ఈ ఐఎస్ఒ సర్టిఫకేషన్ నాక్ ద్వారా మూల్యాంకనం మరియు అక్రిడిటేషన్ ప్రక్రియలో కీలకమైన పరిణామమని ఆమె తెలిపారు. వర్సిటీలో సౌకర్యాలు, విద్యార్థులకు నాణ్యమైన విద్యా సేవలు అందించడంతో పాటు నాణ్యమైన పర్యావరణ వ్యవస్థ నిర్వహించడంలో అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలకు అనుగుణంగా ఉన్నాయని ఈ సర్టిఫికేషన్ సూచిస్తుందన్నారు. బోధన, బోధనేతం సిబ్బందికి మౌలిక సదుపాయాలు వర్సిటీ లోని వివిధ అంశాల సమగ్ర ఆడిట్ ఉంటుందన్నారు. వర్సిటీకి నాక్ అక్రిడిటేషన్ సాధించడంలో ఐఎస్ఒ సర్టిఫికేషన్ కీలకపాత్ర పోషిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య అనురాధ,రిజిస్ట్రార్ డా॥ వేణుగోపాలరెడ్డి, వర్సిటీ ఐక్యూఎసి డైరెక్టర్ ఆచార్య శ్యామల పాల్గొన్నారు.



సర్టిఫికేషన్ గుర్తింపు పత్రాలు చూపుతున్న ఉపకులపతి

# ఏటిఎంలో చోరీ విఫలం... ఇంట్లో చోరీ సఫలం

**చోరీల పట్ల ఐతేపల్లి వాసుల భయాందోళన**



చంద్రగిరి, మే 3 ప్రభాతవార్త: ఏటియంలో చోరీ చేద్దామనుకున్న దొంగల ప్రయత్నం విఫలం కాగా ఓ ఇంట్లో మాత్రం చోరీకి పాల్పడి సఫలమయ్యారు. వివరాలను పరిశీలిస్తే.. గతవారం రోజుల క్రితం ఐతేపల్లిలోని ఓఏటియంలో దొంగలు చోరీకి ప్రయత్నించి కుదరకపోవడంతో వెళ్ళిపోయారు. అయితే తిరిగిగురువారం రాత్రి గ్రామానికి పాదిరి వల్లెమ్మ ఇంట్లో దొంగలుపడి టివి, వెండిదీపాలు, సామగ్రి, రూ.8 వేలు నగదు సహా సిసి ఫుటేజీ హార్డ్‌డిస్క్‌లను దోచుకుపోయారు. బాధితురాలు గురువారం కాలూరులోని తన కుమారుడు మురళిరెడ్డి వద్దకు వెళ్ళి వచ్చిన ఆమె ఇంట్లో పరిస్థితి గమనించి చోరీజరిగినట్లు గుర్తించారు. శుక్రవారం పోలీసులకు ఫిర్యాదు చేయడంతో వేలిముద్రల నిపుణులు నమూనాలను సేకరించుకుని వెళ్ళారు. పోలీసులు కేసుదర్యాప్తు చేపట్టారు.వరుస చోరీల పట్ల గ్రామస్థులు భయాందో ళనకు గురవుతున్నారు.

# శ్రీశైలం బోర్డు చైర్మన్ చక్రపాణిరెడ్డి.... వైకాపాకు గుడ్‌బై

**రోజా అవినీతి అరాచకాలు తట్టుకోలేకే రాజీనామా**

తిరుపతి హెల్త్, మే 3 ప్రభాతవార్త : రోజా అవినీతి, అరాచకాలు తట్టుకోలేకే వైసిపి పార్టీకి రాజీనామా చేస్తున్నా అని శ్రీశైలం బోర్డు చైర్మన్ రెడ్డివారి చక్రపాణి రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం తిరుపతి ప్రెస్ క్లబ్‌లో మీడియా సమావేశంలో శ్రీశైలం బోర్డు చైర్మన్ రెడ్డి వారి చక్రపాణి రెడ్డి మాట్లాడుతూ తమ కుటుంబం 1978 నుంచి రాజకీయాలు చేస్తున్నామని తమచినాన్న సర్పంచ్ స్థాయి మినిస్టర్ అయ్యాడని నేను 1983 నుండి రాజకీ యాల్లో ఉన్నానని తమ కుటుంబం పై ఏనాడు కూడా అవినీతి ఆరోపణలు లేవని నగరి నియోజకవర్గంలో తమ కుటుంబానికి చక్రంతిప్పిన చక్రపాణిరెడ్డి అని పేరు మాత్రం సంపాదించామని.. రోజా లాగా అవినీతి ఆరోపణలు తమ కుటుంబం పై ఏనాడు లేవని ఈమెకు ఈమె కుటుంబానికి నిద్రలేచినప్పుడు నుండి పడుకునే వరకు అవినీతితప్ప వేరే ఆలోచన లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా ల్యాండ్ మాఫియా.. ఇసుకమాఫియా.. శాండ్ మాఫియా విషయ ంలో నగరి ప్రజలలో అవినీతి రోజా అని పేరు తెచ్చుకున్న గొప్ప ఎమ్మెల్యే రోజాకే దక్కిందనిఆయన అన్నారు. ఆమె ఆగడాలను అరాచకాలను అధిష్టానానికి ఎన్నో సార్లు తెలియజేసిన ఫలితం లేకుండా పోయిందని ఆమె ఓడిపోతుందని అధిష్టానానికి ఐదు మండలాల నాయకులు కలిసికట్టుగా వెళ్లి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి తెలిపినాతిరిగిఆమెకే టికెట్ ఇవ్వడం చాలా బాధాకరమన్నారు. తమకు ఇప్పటికి కూడా పార్టీ అధిష్టానంలో గానిపార్టీ అధిష్టానంతో గాని పార్టీలో ఉన్న నాయకులు గాని ఏలాంటి విభేదాలు లేవని కేవలం రోజాఅరాచకాలకు అడ్డువేసి నగరిప్రజలను కాపాడుకోవడం కోసమే పార్టీకి రాజీనామా చేస్తున్నామని ఆయన అన్నారు.ఈ విలేకరుల సమావేశంలో వడమాలపేట జడ్పిటిసి మురళీధర్ రెడ్డి, పుత్తూరుఎంపిటిసి ఏలుమలై,విజయపురం ఎంపిటిసి లక్ష్మిపతి రాజు, కొప్పేడు ఎంపిటిసిరెడ్డివారిభాస్కర్ రెడ్డి,ఐదు మండలాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న శ్రీశైలం బోర్డు చైర్మన్ రెడ్డివారి చక్రపాణిరెడ్డి

# సర్వం... 'సర్వే' మయం!

**ఎవరికి వారే గెలుపు ధీమా**

(ప్రభాతవార్త - తిరుపతి )

ఎన్నికల తేదీ సమీపిస్తున్న కొద్దీ ప్రతినోటా సర్వేమాట వినిపిస్తోంది.ఫలానా సర్వేప్రకారం ఈ సారి మళ్ళీ మాదే ప్రభుత్వం అని అధికార పార్టీ,అబ్బే ఆ సర్వే కు అంతవిశ్వసనీయత లేదని తమ పార్టీనే అధికారంలోకి వస్తుందని ప్రతిపక్షపార్టీ ధీమా.గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ ఎన్నికలు రాష్ట్రంలోని మూడు ప్రధాన ప్రాంతీయపార్టీలకు జీవన్మరణ సమస్యలా మారాయి.తాము గత ఐదేళ్ళలో చేసిన సంక్షేమ ఫలాలు తమను మళ్ళీ విజయతీరాలకు చేరుస్తాయని పలువురు వైకాపా అభ్యర్థులు భారమంతా ఆ పార్టీ అధినేత,ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మీద వేసి ప్రశాంతంగా తమ ప్రచారం తాము చేసుకుంటున్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ వైకాపా తిరిగి రాకూడదని కంకణం కట్టుకున్న తెలుగుదేశం పార్టీకి జనసేన తోడవడం,కొన్నాళ్ళకు వారికి కేంద్రంలో అధికార పార్టీ బిజెపి కూడా జత కట్ట డంతో విజయం తమదేఅని ఆ మూడు పార్టీల కూటమి ఢంకాబజాయించి మరీ చెబుతోంది.ఈ ఎన్నికలలో గతంలో ఎన్నడూ లేని ఓ వింత పరిస్థితి ఎదురు కానుంది. ఎన్నికలలో ఏ పార్టీ విజయం సాధించినా తక్కిన పార్టీ మనుగడే ప్రశ్నార్థకంగా మారేప్రమాదం ఎదురుకానుందన్నది రాజకీయ విశ్లేషకుల అంచనా. మూడు ప్రాంతీయ పార్టీలకు ఇది ఒకరకంగా సవాల్.ఈ నేపథ్యంలో ఎన్నికల మార్కెట్‌లో ఇటు సర్వేలు...అటు బెట్టింగులకు కొదవేలేదు. అలా ఎవరికి తోచిన పద్ధతులలో వారు సర్వేలపేరిట జనాన్ని అయోమయంలో నెట్టేస్తున్నారు.కాకలు తీరిన సెఫాలజిస్టులే కాదు..ఓ మోస్తరు జర్నలిస్టుగా పేరుతెచ్చుకున్న వారు, కొన్ని కార్పొరేట్ కంపెనీలు..అవీ ఇవీ అని తేడా లేకుండా కొల్లలుగా సర్వేలు నెట్టింట్లో వైరల్ అవుతున్నాయి. ఆ సర్వేలు ఒక్క తెలుగురాష్ట్రాలకు చెందిన వారే కాకుండా జాతీయస్థాయిలో వున్న పలు హిందీ,ఇంగ్లీష్ న్యూస్ ఛానళ్ళ పేరిట కూడా వస్తున్నాయి. ఏ సర్వేకు ఏ పాటి విశ్వసనీయత వుందో తెలియదు కానీ, ప్రతి ఒక్కరూ తమ సర్వేప్రకారమే నూటికి నూరు పాళ్ళు ఫలితాలు వుంటా యని బల్లగుద్ది మరీ చెబుతున్నారు.సర్వే కోసం సాధారణంగా వారు పాటించే పద్ధతులు,ఎంత మందిని వారు కలిసింది,వారిలో వర్గాలవారిగా,ప్రాంతాల వారిగా,అవసరమైతే కులాల వారిగా కూడా సర్వేచేయడం,వంద మందిలో ఎవరి అభిప్రాయం ఎలా వుందో తెలుసుకుని ఆ దామాషాలో విస్తృత అభిప్రాయాలను అంచనా వేయడం చేస్తుంటారు. కానీ ఇందుకు భిన్నంగా ఎలాంటి సమాచారం లేకుండా,తాము ఏ శాస్త్రీయ పద్ధతిలో చేస్తున్నామో తెలపకుండా కెమెరా ముందుకు వచ్చి 175 నియోజక వర్గాలను డిస్‌ప్లే మీద చదువుకుంటూ ఏ నియోజకవర్గంలో ఎవరు గెలుస్తున్నారు అని కొందరు, ఎందుకు ఓడిపోతున్నారు అని ఇంకొందరు, గెలిచేవారికి ఇంత మెజారిటీ వస్తుందని అంకెలతో సహా చెప్పడం మరికొందరు ఇలా సోషల్‌మీడియా అంతా ఈ సర్వేలమయంగా మారింది.దీనికి తోడు కొందరు జాతకాల ప్రకారం ఆయనే మళ్ళీ ముఖ్యమంత్రి అని ఒకరు..లేదు ఎట్టి పరిస్థితుల్లోనూ ఆయన ఈ సారి దిగిపోక తప్పదని మరొకరు తమ పాండిత్యాన్ని యూట్యూబుల్లోనింపుతున్నారు. ఇంకొందరు గవ్వల శాస్త్రం, చిలుకజోస్యం అంటూ రాజకీయాలపై తమ అవగాహనను పది మందితో పంచుకుంటున్నారు. ఇప్పటిదాకా ఏ సర్వేకూడా శాస్త్రీయ పద్ధతిలో జరగకపోయినా ఎవరి సర్వేలతో వారు తమదే ప్రభుత్వం అని చంకలు గుద్దుకుంటూ ఆనందం పొందుతున్నారు. చివరకు జూన్ 4న ఇ.వి.ఎంలు తేల్చేదే అసలైన సర్వే ఫలితం అన్నది జగమెరిగిన సత్యం.



# టిటిడి సేవలకు గవర్నర్ ప్రశంసలు

**-22న వెంగమాంబ జయంతి ఉత్సవాలు -టిటిడి విద్యాసంస్థల్లో ఉత్తమఫలితాలు -టిటిడి ఈఓ ధర్మారెడ్డి**

తిరుమల,మే 3ప్రభాతవార్తప్రతినిధి: టిటిడి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బర్డ్ ఆస్పత్రి, పద్మావతి చిన్నపిల్లల హృదయాలయ ఆస్పత్రుల్లో అందిస్తున్న వైద్యసేవలను రాష్ట్ర గవర్నర్ జస్టిస్ అబ్దుల్‌నజీర్ అభినందించారని టిటిడి ఈఓ ఏవి ధర్మారెడ్డి తెలిపారు. బర్డ్‌లో నిరుపేదలకు ఉచితంగా మోకాలి కీళ్ళ మార్పిడి, ఇతరఎముకల సంబంధిత వ్యాధులకు అంది స్తున్న చికిత్స,పద్మావతిలో చిన్నపిల్లల గుండె శస్త్రచికిత్సలు చేసి చిన్నారులకు అందిస్తున్న సేవల పట్ల గవర్నర్ సంతృప్తి చెందారన్నారు. ఏడాదిలో 14 గుండె మార్పిడి శస్త్రచికిత్సలు నిర్వహించి ,రికార్డు సృష్టించిన్లు తెలిపారు. 2,500పైగా గుండె శస్త్రచికిత్సలు నిర్వహించామన్నారు. శుక్రవారం ఉదయం "డయల్ యువర్ ఈఓ" కార్యక్రమానికి ముందు టిటిడి ఈఓ ఏవి ధర్మారెడ్డి అధికారులతో కలసి వేసవిసెలవుల రద్దీ ఏర్పాట్లు, హనుమత్‌జయంతి ఉత్సవాలు నిర్వహణ, తిరుపతి పరిసరాల్లోని ఆలయాల్లో ఉత్సవాలు వాటిపై వివరించారు. తిరుమలలోని ధర్మగిరి వేదవిజ్ఞానపీఠంలో జూన్ 2వతేదీ ఉదయం సూర్యోద యంతో సంపూర్ణ సుందర కాండ అఖండ పారాయణం ప్రారంభమవుతుంది. టిటిడి విద్యాసంస్థల్లో పది,ఇంటర్ ఫలితాల్లో మెరుగైన ఫలితాలు వచ్చాయ న్నారు. 22వతేదీ తిరుమలలో వెంగమాంబ జయంతి ఉత్సవాలు జరుగుతాయన్నారు. ఆకాశగంగ వద్ద బాలాంజ నేయస్వామి ఆలయంలో జూన్ 1వతేదీ నుండి 5వరకు ఐదురోజులపాటు హనుమత్ జయంతి ఉత్సవాలు అత్యంత వేడుకగా జరిపేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఈఓ తెలిపారు. వేసవిసెలవుల్లో తిరుమలకు విచ్చేస్తున్న భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేపట్టామన్నారు. 23న తిరుపతి కపిలేశ్వర ఆలయంలో పత్రపుష్ప యాగం నిర్వహిస్తామన్నారు.అన్నమయ్య జయంతి వేడుకలు వైభవంగా జరుపు తామన్నారు. టిటిడి జెఈఓలు గౌతమి, వీరబ్రహ్మం, సిఈ నాగేశ్వరరావు, ఎస్వీబిసి సిఈఓ షణ్ముఖకుమార్, సిపిఆర్ఓ డాక్టర్ తలారి రవి, పిఆర్ఓ నీలిమ, డిఈఓ డాక్టర్ భాస్కర్‌రెడ్డి, ఎస్టేట్ అధికారి మల్లికార్జున, ఎస్ఇ2 జగదీశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# తవణంపల్లెలో పెనుగాలులకు... నేలరాలిన మామిడి

**-మండలంలోని పలు ప్రాంతాలలో రైతులకు తీవ్ర నష్టం**



శుక్రవారం సాయంత్రం వర్షం సందర్భంగా వీచిన పెనుగాలులకు నేలరాలిన మామిడి కాయలు

తవణంపల్లె, మే 3 ప్రభాతవార్త: మండలంలోని పలు ప్రాంతాలలో శుక్రవారం కురిసిన భారీపెనుగాలులతో కూడిన వర్షంతో మామిడికాయలు నేలరాలడంతో రైతులకుతీవ్రనష్టం వాటిల్లింది. మండ లంలో పలు ప్రాంతాల్లో గురు, శుక్రవారాల్లో భారీ పెనుగాలులతో కూడిన అకాల వర్షం కురిసింది. ఈమేరకు ఈమేరకు అరగొండ, దిగువమాఘం, తడకర, తవణంపల్లె, ఉత్తర బ్రాహ్మణపల్లె, ఐరాలక్రాస్, జొన్నగురకల, మత్యం, చెంగనపల్లె తదితరప్రాంతాలలో శుక్రవారం కూడా భారీ పెనుగాలలతోకూడిన వర్షం కురిసింది. గురువారం కురిసిన వర్షాల సందర్భంగా పెనుగాలులతో మండలంలోని పలు ప్రాంతాల్లో రైతులు సాగు చేస్తున్న మామిడి పంటకునష్టం వాటిల్లింది. ఈ మేరకు టన్నుల కొద్ది మామిడి కాయలు నేలరాలడంతో లక్షలాది రూపాయలు నష్టం వాటిల్లింది.అలాగే శుక్రవారంమరో మారుపెనుగాలులతో కూడిన వర్షం కురిసింది. ఈపెనుగాలులకు ఉన్న మామిడికాయలు కూడా భారీ ఎత్తున నేలరాలడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. నేలరాలిన మామిడికాయలను గాజులపల్లె, బంగారుపాళ్యం, పలమనేరు తదితర ప్రాంతాలకు తరలించి తక్కువ ధరకు విక్రయిస్తున్నారు. ప్రకృతి వైపరీత్యాల కారణంగా ఈఏడాది మండలంలోని 10 శాతంకు మించి మాఇడి పంట దిగుబడి వచ్చే సూచనలు లేదు.

ఈనేపథ్యంలో ఇప్పటికే పంట సాగుకోసం, మందుల పిచికారి కోసం మామిడిరైతులు లక్షలాది రూపాయలు అప్పులు చేసి ఖర్చుచేశారు, అయితే గత రెండు రోజులుగా కురుస్తున్న పెనుగాలుల కారణంగా వందల టన్నుల మామిడికాయలు పక్వ దశకు వస్తున్న సమయంలో నేలరాలడంతో రైతులు తీవ్ర నష్టాలకు గురవుతున్నారు. ఇదిలా వుండగా శుక్రవారం సాయంత్రం కురిసిన వర్షాల సందర్భంగా వీచిన పెనుగాలులకు పలు ప్రాంతాల్లో చెట్లు, కొమ్మలు విరిగి పడడంతో సాయంత్రం 4 గంటల నుండి రాత్రి ఏడు గంటల వరకు విద్యాత్ సరఫరాలకు అంతరాయం ఏర్పడింది. ఎట్టకేలకు ట్రాన్స్‌కో అధికారులు చెట్టు కొమ్మలనను తొలగించి విద్యుత్ సరఫరాను పునరుద్దరించారు.

## భరత్ సమక్షంలో వైకాపాలో దేశం నేతల చేరిక

కుప్పం, మే 3 ప్రభాతవార్త



గుడుపల్లె మండలం చీకటిపల్లికి చెందిన దేశం సీనియర్ నేత డిఆర్ ఎల్లప్ప, శాంతిపురం మండలం కొల మడుగుకు చెందిన దేశం సీనియర్ నేతలు మునివెంక టప్ప, సుబ్ర మణ్యం, బాలాజీలు శుక్రవారం ఎమ్మె ల్సీ, జిల్లా వైకాపా అధ్యక్షుడు భరత్ సమక్షంలో వైకాపాలో చేరారు. కుప్పం క్యాంప్ కార్యాలయంలో పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్సీ భరత్ పార్టీ కండువాలు కప్పి ఆహ్వా నించారు. అలాగే చెక్కునత్తం పంచాయతీకాలనూరుకు చెందిన సద్దాం, బాషా, సాబుతదితరులు భరత్ సమక్షంలోవైకాపాలో చేరారు. కార్యక్రమాల్లో జడ్పీటిసి కృష్ణమూర్తి, ఆర్‌బికె ఛైర్మన్‌మం జప్ప, ఎస్సీ సెల్ నాగభూషణం, సేవాదళ్‌వెంకటేష్, వాల్మీకికార్పొరేషన్‌డైరెక్టర్ సుబ్బరాజు, జడ్పీటిసి శ్రీనివా సులు, పిఎసిఎస్ ఛైర్మన్ మునిరత్నం గౌడు, వైస్ ఎంపిపి షౌకత్ అలీ, సర్పంచులు పెరుమాళ్, మంజునాథ్ పాల్గొన్నారు.

## లక్ష ఓట్ల మెజార్టీ లక్ష్యంగా కృషి

కుప్పంరూరల్, మే 3 ప్రభాతవార్త

కుప్పంలో ఈసారి చంద్రబాబునాయుడుకు లక్ష ఓట్ల మెజార్టీ సాధనకు పార్టీ శ్రేణులు శక్తివంచన లేకుండా పనిచేయాలని తెదేపా ఇన్‌చార్జ్ పిఎస్ మునిరత్నం పేర్కొన్నారు. శుక్రవారం కంగుందిలో కెఎస్ఎస్ శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. సమావేశంలో నేతలు ధనశేఖర్, దివాకర్, ఎవి రవి, మునాఫ్, తిరుపతి, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

**రామకుప్పం :** చంద్రబాబు గెలుపుకు కుటుంబ సారధులు కీలకమని మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు, మండల టిడిపి అధ్యక్షుడు ఆనందరెడ్డి పేర్కొన్నారు. రామకుప్పం, చెల్దిగానిపల్లిలో జరిగిన కెఎస్ఎస్ శిక్షణ సమావేశంలో వారు మాట్లాడారు. కార్యక్రమంలో నేతలు ఆంజనేయరెడ్డి, నరసింహులు, సీతాపతి, నందారెడ్డి, విజయకుమార్‌రెడ్డి, రామకృష్ణప్ప, నయాజ్ తదితరులు పాల్గొన్నారు.

## మండలంలోని చేతి పంపులను యుద్ధప్రాతిపదికన మరమ్మతులు చేయించాలి - ఎంపీపీ



పాలసముద్రం, మే 3 ప్రభాతవార్త:

పాలసముద్రం మండల కేంద్రంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం ఎంపీపీ శ్యామల, ఎంపీడీవో రామనాథరెడ్డి ఆధ్వర్యంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సర్వసభ్య సమావేశం సాఫీగా సాగింది. గతసమా వేశంలో తెలిపిన సమస్యలు ఎంత వరకు పరిష్కారమయ్యాయని ఎంపీపీ శ్యామల అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున సమావేశంలో తగు జాగ్రత్తలు పాటించాలని ప్రజాప్ర తినిధులకు సభ్యులకు ఎంపీపీ సూచించారు. మండలంలో అన్ని గ్రామాల్లో పని చేయని చేతి పంపులను యుద్ధప్రాతిపదికన మరమ్మతులు చేయించాలని, పైపులైన్ పొడిగింపు, మోటార్లు కొనుగోలు వంటివి ఏమైనా ఉంటే ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులకు ప్రతిపాదనలు అందజేయాలన్నారు. పైపులైన్ లీకేజీలు లేకుం డా చూడాలని, గ్రామాల్లో ఉన్నబోర్లను, బోరు బావుల మోటార్లు రిపేరు చేపించాలని గ్రామంలో ఉన్న తాగునీటివనరులనుఅన్నింటిని వాడుకలోకి తీసుకురావాలని తెలిపారు. సమావేశంలో జడ్పీటీసీ అన్బుగన్, వైస్ఎంపీపీశేఖర్ మందడి, సర్పంచ్ గాలి మహేష్‌నాయుడు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## ఐక్యమిత్ర బృందం వారు అన్నదాన కార్యక్రమం



పాలసముద్రం, మే 3 ప్రభాతవార్త:

పాలసముద్రం మండలంలోని వనదుర్గాపురం అత్తి మంజేరి గ్రామ సమీపంలో వెలసి ఉన్న శ్రీ ద్రౌపదీ ధర్మరాజు ఆలయంలో మహాభారతం ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం ఆవుల మల్లించుట సందర్భంగా శుక్రవారం సాయంత్రం అత్తిమంజేరి గ్రామానికి చెందిన ఐక్యమిత్ర బృందం వారు అన్నదాననిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమానికి మహిళలు, యువకులు గ్రామ ప్రజలు భారీ సంఖ్యలో వచ్చి అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ఐక్యమిత్ర బృందాన్ని ఆలయ ధర్మకర్తలు సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ఐక్యమిత్ర బృందం మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక విలువలు కలిగి భక్తిశ్రద్ధలతో మెలగాలన్నారు.

## గుడిపాలలో వైసిపికి భారీ షాక్

**గుడిపాల, మే 3 ప్రభాతవార్త:** గుడిపాల మండలంలో వైకాపాకు రోజురోజుకు భారీ షాక్ తగులుతూనే వుంది. గురువారం తెలుగుదేశం అభ్యర్థి గురజాల జగన్మోహన్ ఆధ్వర్యంలో చంద్రగిరి పర్యటనకు విచ్చేసిన టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ సమక్షంలో వైసిపిలో క్రియాశీలకంగా వున్నగుడిపాల మండలానికి చెందిన ఎంపిటిసి గోళ్లహరి ప్రసాద్ చౌదరి తన అనుచరులతో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. చిత్తూరులో ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల జగన్మోహన్, ఎంపి అభ్యర్థి దగ్గుమళ్ల

## యువకులు రాజకీయాలకు కీలక మలుపులు కావాలి

### - పారిశ్రామికవేత్త రాశికి మంత్రి అభినందన

పుంగనూరు, మే3 ప్రభాతవార్త



యువకులు పారిశ్రామిక రంగంలో ముందుకు రావాలని, తాము నిలబడడమే కాకుండా పాతిక మందికి ఉపాధి కల్పించనపుడే సమాజం బాగు పడుతుందని, ఇందుకు యువపారిశ్రామికవేత్త రాశి నిదర్శనమని మంత్రి పెద్దిరెడ్డి అన్నారు. గురువారం మంత్రి పుంగనూరులో పర్యటన సందర్భంగా కొత్తఇందు ్లలో రాజ శేఖరజెట్టి మంత్రికి పుష్పగుచ్చం అందించారు. రాజశేఖర్ తన కృషితో చిన్నగా ప్రారంభించిన కోళ్ళపరిశ్రమ ఇపుడు తమిళనాడు, ఆంధ్రప్రదేశ్‌లలో విస్తరించ డంతో పాటు యువకులకు ఉపాధి కల్పిస్తున్నారని అభినందించారు. పుంగనూ రులో పరిశ్రమల స్థాపనతోపాటు యువకులకు ఉపాధికల్పించడానికి రానున్న ఐదేళ్ళకాలంలో కార్యాచరణ చేసి చూపిస్తామని, వచ్చే రెండేళ్లలోనే వేలాది మందికి ఉద్యోగంకల్పిస్తామ నా న్నరు. కార్యక్రమంలో ఆయన వెంట కొండవీటి, మున్సిపల్ ఛైర్మన్‌అలీంబాషా, ఆర్టీసియూనియన్ అధ్యక్షుడుజయరామిరెడ్డి, వక్ఫ్‌బోర్డు ఛైర్మన్, అము క్క, గెరిగిపల్లిశ్రీనివాసులు, కౌన్సి లర్లు పాల్గొన్నారు.

## అలక వీడిన పీటర్ - దగ్గుమళ్ళకు మద్దతు

చిత్తూరురూరల్, మే 3 ప్రభాతవార్త:



చిత్తూరు పార్లమెంట్ తెలుగుదేశం అభ్యర్థి దగ్గుమళ్ల ప్రసాదరావు గెలుపే లక్ష్యంగా పనిచేస్తానని తెలు గుదేశం ఎస్సీ సెల్ అధ్యక్షుడు పీటర్ పేర్కొన్నారు. ఎంపి టికెట్ ఆశించి టికెట్ రాకపోవడంతో మనస్తాపానికిగురై గత కొంతకాలంగా పార్టీ కార్య కలాపాలకు దూరంగా వున్న పీటర్ పార్టీ అధిష్టానం, జిల్లా నాయకులు, అనుచర వర్గం నిర్ణయం మేరకు శుక్రవారం ఎంపి అభ్యర్థి దగ్గుమళ్ల ప్రసాదరావును కలసి అభినందించారు.

## 10న కాణిపాకం హుండీల లెక్కింపు

కాణిపాకం, మే 3 ప్రభాతవార్త:

కాణిపాకం శ్రీవరసిద్ది వినాయకస్వామివారి దేవస్థానంలో ఈనెల 10న హుండీల లెక్కింపు నిర్వహించనున్నట్లు ఆలయ ఈఓ వెంకటేశు తెలిపారు. స్థానిక ఆస్థాన మండపంలో ఉదయం 7 గంటలకు స్థానిక యూనియన్ బ్యాంకు వారిచే జరిగే హుండీ లెక్కింపు కార్యక్రమంలో ఆలయ అధికారులు, సిబ్బంది తప్పక హాజరు కావాలని కోరారు.

## చంద్రబాబు కోసం ఆలయంలో పూజలు

కుప్పం, మే 3 ప్రభాతవార్త



తెలుగుదేశం అధినేత నారా చంద్ర బాబునాయుడు సంపూర్ణ ఆరోగ్యంతో ఉండా లని, అలాగే కుప్పంలో ఈసారి లక్ష ఓట్ల మెజార్టీతో విజయం సాధించాలని కోరుతూ మండలంలోని కూసూరు అటవీప్రాంతంలోని శ్రీబాలసుబ్రమణ్య స్వామి ఆలయం లో తెదేపా నేతలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్యదర్శి, కుప్పం పార్టీ విస్తరణ కమిటీ కన్వీనర్ డా॥ బిఆర్ సురేష్‌బాబు హాజరయ్యారు. కార్యక్రమాల్లో రాష్ట్ర నేతలు వైద్యం శాంతారాం, చెక్కునత్తం మణి, బిసి సెల్ అధ్యక్షుడు మురళి, నేతలు జెకె సంతోష్, సుందర్, కనకరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## 20 అంశాలతో చంద్రబాబు ప్రత్యేక మేనిఫెస్టో

కుప్పం, మే 3 ప్రభాతవార్త

ఎన్డీయే ప్రభుత్వం అధికారంలో రాగానే కుప్పానికి ప్రత్యేక మేనిఫెస్టో అమలుకు తెదేపా అధినేత చంద్రబాబునాయుడు రూపకల్పన చేశారని ఎమ్మెల్సీ, సమ న్వయ కమిటీ ఛైర్మన్ డా॥ కంచర్ల శ్రీకాంత్ తెలిపారు. శాంతిపురం మండలం నారసింహేపల్లి, కడపల్లి పంచాయతీ కాళిగానూరులకు చెందిన పలువురు వైకాపాను వీడిఎమ్మెల్సీ డా॥ కంచర్ల సమక్షంలో తెదేపాలో చేరారు. ఈసంద ర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రానికి అంతా ఒక మేనిఫెస్టో అయితే కుప్పానికి రాష్ట్రంతో పాటు ఇరవై అంశాలతో కూడిన మేనిఫెస్టోను అమలు చేయడం జరుగుతుందన్నారు. ఇదిస్వయంగా చంద్రబాబు నాయుడు సూచనలతో రూపొందిం చిన మేనిఫెస్టో అన్నారు. అనంతరం పార్టీలో చేరిన వారిని పార్టీ కండువా కప్పి సాదర ంగాఆహ్వానించారు. సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి డా॥ సురేష్‌బాబు, స్థానిక నేతలు పాల్గొన్నారు.

# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

## ప్రాణం తీసిన ఈత సరదా

### -బావిలో పడి బాలుడి మృతి



కాటిపేరి(చౌడేపల్లి), మే 3 ప్రభాతవార్త

ఈత సరదా బాలుడి ప్రాణం తీసిన ఘటన చౌడేపల్లి మండలం కాటిపేరిలో జరిగింది. పుంగనూరు అగ్నిమా పక అధికారిసుబ్బరాజుకథనం మేరకు... అన్న మయ్య జిల్లా మదనపల్లి పరిధిలోని బసినికొండకు చెందిన కె.జగదీష్(16) వేసవి సెలవులకని కాటిపేరిలోని వారిబంధువుల ఇంటికి వచ్చాడు. ఎండ తీవ్రత అధి కంగా వుండటంతో గ్రామానికి సమీపంలోని ఓ వ్యవసాయ బావిలో ఈతకని స్నేహితులతో కలసివెళ్ళాడు. బావిలో ఈతాడుతున్న జగదీష్ ఉన్నట్టుండి మునిగి పోయాడు. ఎంతకీబయటకు రాకపో వడంతో పుంగనూరు అగ్నిమాపక కేంద్రానికి సమాచారమిచ్చారు. స్పందించిన అగ్నిమాపక రెస్క్యూ టీమ్ సభ్యుల వ్యవసాయ బావిలో తనిఖీలు చేసి మృతదేహాన్ని వెలికి తీశారు.

## వైష్ణవీదేవీ పాహిమాం...!

పుదిపట్ల(చౌడేపల్లి), మే 3 ప్రభాతవార్త



పుదిపట్ల స్వయంభు వైష్ణవీదేవీ ఆలయంలో సంప్రదాయ బద్ధంగా పూజలు జరిగాయి. ఆలయం ప్రాంగణంలోనినాగభైరవుడు, ఆంజనేయస్వామి వార్లను భక్తులు దర్శించుకున్నారు. భక్తులకు ఆలయ నిర్మాణదాత వినోద్‌కుమార్‌రెడ్డి పవిత్ర తీర్థ ప్రసాదా లందించారు.

## రాహుకాలాభిషేకానికి విశేష స్పందన



బోయకొండ(చౌడేపల్లి), మే 3 ప్రభాతవార్త

శక్తిక్షేత్రం బోయకొండ గంగమ్మ ఆలయంలో నిర్వహించిన రాహుకాలాభిషేకానికి దంపతుల నుంచివిశేష స్పందనలభించింది. ఉదయాన్నే అమ్మవారికి విశేషా భిషేకం, అలంకరణగావించారు. అనంతరం పాతకళ్యాణకట్ట భవనంలో అన్నదాన శిబిరాన్ని ఏర్పాటు చేసారు.

## వృక్షశాస్త్ర అధ్యాపకురాలు ఎం.హేమలతకు డాక్టరేట్

చిత్తూరురూరల్, మే 3 ప్రభాతవార్త:



పలమనేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వృక్షశాస్త్ర అధ్యాపకురాలిగా పనిచేస్తున్న ఎం.హేమలతకు శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రదానం చేసింది. శ్రీవెంకటేశ్వర విశ్వవిద్యాలయంవృక్షశాస్త్ర విభాగానికి చెందిన ప్రొఫెసర్ యశో దమ్మ పర్యవేక్షణలో 'ఫైటోకెమికల్ స్క్రీనింగ్అండ్ ఆంటీమైక్రోబియల్ ఆక్టివిటీ ఆఫ్ సర్టెన్ మెడిసినల్ ప్లాంట్స్ ఆఫ్ అర్ధగిరి హిల్స్ ఆఫ్ చిత్తూరుడిస్ట్రిక్ ఏపి' అనే అంశంపై పరిశోధనా పత్రం సమర్పించినందుకు డాక్టరేట్‌ప్రదానం చేసినట్లు ఎస్వీ యూనివర్శిటీ పరీక్షలవిభాగం అధిపతి డి.దామ్లానాయక్ ఒక ప్రకటనలో తెలిపారు.

## తెలుగుదేశంలో చేరిక



కార్వేటినగరం, మే 3 ప్రభాతవార్త:

కార్వేటినగరం మండలం గోప శెట్టిపల్లె పంచాయతీకి చెందిన పళనిరెడ్డి శుక్రవారం బెంగు ళూరులో గంగాధరనె ల్లూరు నియోజకవర్గ దేశం అభ్యర్థి థామస్ తమ్ముడైన నిధి సమ క్షంలో తెలుగుదేశంలో చేరారు. మాజీ వైస్ ఎంపిపి రవికు మార్, టికెయంపేట గోవిందస్వా మి సమక్షంలో పళనిరెడ్డితో పాటు 50మందిని పార్టీలో చేర్చారు. కార్యక్రమంలో నడింపల్లి యువరాజు, సుబోష్‌రాజు, పలువురు నాయకులు వున్నారు.

# గూడూరు డివిజన్

గూడూరు, సూళ్లూరుపేట, వెంకటగిరి నియోజకవర్గాలు

## మా కుటుంబం అండగా వుంటుంది : నేదురుమల్లి రాజ్యలక్ష్మి

వెంకటగిరి టౌన్, మే 3, ప్రభాతవార్త



తమ కుటుంబం నియోజకవర్గ ప్రజలకు ఎప్పుడూ అండగా ఉంటుందని మాజీ మంత్రి నేదురుమల్లిరాజ్యలక్ష్మి తెలిపా రు. వెంకటగిరిలో పలువురిని ఆమె పరామ ర్శించారు. మర ణించిన వారి చిత్రపటం వద్ద నివాళులు అర్పించి కుటుంబ సభ్యు లను ఓదార్చారు. ప్రజాసేవకే తమ జీవితం అంకి తం అని తెలిపారు. నందగోపాల్ డిష్ రాము ఇళ్లకు వెళ్లి ఆమె వారి యోగక్షేమాలు తెలుసుకున్నారు.

## కురుగొండ్ల ఆధ్వర్యంలో టిడిపిలో చేరిక

వెంకటగిరి టౌన్, మే 3, ప్రభాతవార్త



మాజీ ఎమ్మెల్యేకురు గొండ్ల రామకృష్ణ ఆధ్వ ర్యంలో సైదాపురం వెంక టగిరి మండ లాలకు చెందిన పలువురు వైసిపి నుండి తెలుగుదేశం లో చే రారు. సైదాపురం మండలానికి చెందిన విజయల్ రెడ్డి వెంకటగిరి మండలానికి చెందిన పం జామ్ గ్రామం నుండి పలువురు తెలుగుదేశంలో చేరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడుపప్పుచంద్రమౌళిరెడ్డి, టిడిపిమాజీ ఫ్లోర్ లీడర్ చెలికం మధుసూధన్ రెడ్డి, డక్కిలి మండల పార్టీ అధ్యక్షుడు కోటేశ్వర్ రెడ్డి, మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు వెంకటాచలం తదితరులు పాల్గొన్నారు.

## జగన్మోహన్ రెడ్డితోనే అభివృద్ధి సాధ్యం

### నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి

బాలాయపల్లి, మే 3, ప్రభాతవార్త



మాజీ సిఎం చంద్రబాబు నాయుడు మాటలు నమ్మి ఎవరూ మోసపోవద్దని వైసిపి అభ్యర్థి నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి తెలిపారు. మండలంలోని కోసం గుంట, చిలమన్నూరు గ్రామాల్లోఆయన పర్యటిం చారు. ఎన్నికల సమయంలో అలవికాని హామీలను చంద్రబాబు నాయుడు ఇస్తారని ఎన్నికల అనంతరం గాలికి వదిలి వేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి భాస్కర్ రెడ్డి, మండల పార్టీఅధ్యక్షుడు కార్తీక్‌రెడ్డి, మాజీ ఏఎంసి ఛైర్మన్ మధు సూధన్ రెడ్డి, రంగనాథం తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి నుండి వైసిపిలో చేరిక

వెంకటగిరి వైసిపిఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రామకుమార్ రెడ్డి ఆధ్వర్యంలో యచవరం, కోటంబేడే పంచాయితీ నుండి 30 కుటుంబాలు తెలుగుదేశం పార్టీ నుండివైసిపిలో చేరారు. వారికి వైసిపికండువాలు వేసిసాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నేత రాయి రమేష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## పోష్టికాహారం పంపిణీ

గూడూరు, మే 3, ప్రభాతవార్త

స్థానిక ప్రభుత్వ ఏరియాఆసుపత్రిలో శుక్రవారం ప్రగతి సేవా సంస్థఆధ్వర్యంలో ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులకు సంస్థ అధ్యక్షుడు కడివేటి చంద్రశేఖర్ 30 మందికి పౌష్టిక ఆహారాన్ని అందజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి నెల క్రమం తప్పకుండా డాక్టర్ సిఆర్ రెడ్డి ఆరోగ్య సంజీవని అనే కార్యక్రమం ద్వారాడాక్టర్ జనార్ధన్ రెడ్డి, డాక్టర్ రోహిణి సహకారాలతో నిర్వహిస్తున్నామన్నారు. అనంతరం శ్రీ సాయి తిరుమలట్రేడర్స్ వెంకటకులదీప్ పుట్టిన రోజు సందర్భంగా ఓంసాయిరాం చారిటీస్ వృద్ధాశ్రమంలోఅన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమ ంలో సంస్థకార్యవర్గ సభ్యులురాము, కుమార్ నాయుడు, వెంకటేశ్వర్లు, పెంచల య్య, మునిప్రసాద్, నాగరాజు, సాయి, కళ్యాణి, తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర బృందంచే డిస్పెన్సరీ తనిఖీ

చిల్లకూరు, మే 3, ప్రభాతవార్త



చిల్లకూరు మండలం మోమిడీలో డిస్పెన్సరీని కేంద్ర ప్రభుత్వ బృందం తనిఖీ చేసారు. ఈ సందర్భంగావారు మాట్లా డు తూ డిస్పెన్సరీలో అన్ని రకాల వ్యాధు లకు మందులు లభిస్తుందని, ఉచితంగా మందులు వైద్యుని సేవలు అందు బాటులో ఉంటుందన్నారు. ఎన్ఏబిహెచ్ అసెసర్ డాక్టర్ అశోక్ ఽకుమార్, నోడల్ అధికారి డా. వినోద్ బాబు, మోమిడి ప్రభుత్వ ఆయుర్వేద వైద్యులుడా. కలపాటి శేఖర్, సిబ్బంది రీటా, హైమావతి, యోగ ఇన్స్ట్రక్టర్లు సాయి రాం, సునంద, ఏఎన్ఎంహరిత, ఆశవర్కర్లు సుబ్బరత్నమ్మ, జ్యోతి పాల్గొన్నారు.

## టిడిపిలోకి పలువురు చేరిక

సూళ్లూరుపేట, మే 3 ప్రభాతవార్త



స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నాయుడుపేట రూరల్ మండలానికి చెందిన మండల ఉపాధ్య క్షుడు సిద్ధవటం రవివర్మ ఆధ్వర్యంలో పలువురు వైసీపీ కార్యకర్తలు ఆపార్టీని వీడి తెలుగుదేశం పార్టీ కండువాను శుక్రవారం కప్పుకు న్నారు. వీరిని తిరుపతి తెలుగుదేశం అధ్యక్షులు గొల్ల నరసిం హయాదవ్, పార్టీ ప్రధాన కార్యదర్శి వేనాటి సతీష్‌రెడ్డిలు పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూభూహక్కు చట్టాన్ని బలవంతంగా ప్రజలపై రుద్దేందుకు ప్రయత్నిస్తున్నారని ఆయన తెలిపారు. పార్టీ ప్రధాన కార్యదర్శి వేనాటి సతీష్‌రెడ్డి మాట్లాడుతూ సూళ్లూరుపేట నియోజకవర్గంలో టిడిపిలోకి స్వచ్ఛందంగా వలసలుకొనసాగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు కొక్కు శంకరయ్య యాదవ్, కామిరెడ్డి అశోక్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో పోలీస్ కవాతు

చిల్లకూరు, మే 3, ప్రభాతవార్త



సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఓటర్లు అభద్రతకు గురికాకుండా, నిర్భయంగా ఓటు హక్కునువినియోగించుకోవటానికి వారిలో భరోసా కల్పించడానికి చిల్లకూరు మండలంలోని బల్లవోలు, చింతవరం, ఏరూరు, భోదనం గ్రామాల్లో చిల్లకూరు ఎస్ఐ అంజిరెడ్డి ఆధ్వర్యంలో పోలీస్ కవాతు నిర్వహించారు. కేంద్ర బలగాలతో కలిసి స్థానిక పోలీసులు శుక్రవారం జలకూరు మండలంలో కవాతును నిర్వ హించారు.

## సామాజిక అంశాలపై జాతీయ స్థాయి సదస్సు

కోట, మే 3 ప్రభాతవార్త



కోట మండలం విద్యానగర్‌లోని ఎన్‌బికెఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం జాతీయ స్థాయిలో గ్నోసిస్ 2024 అనే సదస్సు నిర్వహించారు. ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ విజయకుమార్‌రెడ్డిజ్యోతి ప్రజ్వలన చేసికార్యక్రమాన్ని ప్రారం భించారు. ఈ కార్యక్రమానికి సుమారు 125 మంది విద్యార్థులు వివిధ అంశాలైన పేపర్ ప్రజంటేషన్, పోస్టర్ ప్రజంటేషన్, పైథాన్ క్విజ్, పేపర్‌క్రాఫ్ట్, వేస్ట్ మెటీరియల తోఉపయోగపడే వస్తువులు తదితర పోటీలు నిర్వహించి నైపుణ్యాన్ని ప్రదర్శించారు. ఈ ప్రదర్శనలో ప్రతిభ కనబరిచిన వారికి విజయకుమార్‌రెడ్డి ప్రశంసాపత్రా లనుసత్కరించారు. మెకానికల్ విభాగాధిపతి సిహెచ్ఆర్ విక్రమ్‌కుమార్, డాక్టర్ శ్రీనివాసులు, పి.శ్రీహరిరెడ్డి, విజయశేఖర్, ఉదయ్‌కుమార్, నాగేంద్ర, రామ్‌ప్రసాద్, ఆర్.శ్రీనివా సులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్రగాయాలు

దొరవారిసత్రం, మే 3 ప్రభాతవార్త

దొరవారిసత్రం మండలం శ్రీధనమల్లి సమీపంలో ఆర్‌అండ్‌బి రోడ్డుపై జరిగిన రోడ్డు ప్రమాదంలో శుక్రవారం రాత్రి ఇద్దరుయువకులు తీవ్రంగా గాయపడ్డారు. సేకరించిన సమాచారం మేరకు వివరాలిలా ఉన్నాయి. సూళ్లూరుపేటకు చెందిన అజయ్‌కుమార్, రమేష్‌బాబు మోటార్‌బైక్‌పై పూలతోట గ్రామానికి వచ్చి తిరిగి సూళ్లూరుపేటకు వెళుతుండగా మార్గం మధ్యలో శ్రీధనమల్లి వద్దకు వచ్చేసరికి ఎదురుగా వాహనాన్ని తప్పించబోయి అదుపుతప్పి బోల్తాపడ్డారు. దీంతో మోటార్‌బైక్‌పై ప్రయాణిస్తున్నఅజయ్‌కుమార్, రమేష్‌బాబుతీవ్రంగాగాయ పడ్డారు. స్థానికులు గుర్తించి క్షతగాత్రులను చికిత్స నిమిత్తం 108 వాహనం సహాయంతో సూళ్లూరుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. దొరవారిసత్రం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకోండి



గూడూరు, మే 3, ప్రభాతవార్త

ఎన్నికల విధుల్లో పాల్గొనేవారు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం వినియోగించుకోవాలని ఆర్డిఓ, రిటర్నింగ్ అధికారి కిరణ్ కుమార్ తెలిపారు. 5,6 తేదీలలో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, గూడూరులో ఫెసిలిటేషన్ సెంటర్‌ను ఏర్పాటు చేసారు. ఫారం 12 దరఖాస్తు చేసిన ప్రతిఒక్కరు పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకోవాలన్నారు.


**Format C-1**

( for candidate to publish in Newspapers, TV )

Declaration about criminal cases

(As per the judgement dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No.536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name of the candidate : Nidigunta Aruna, D/o Narisimhulu, Pedda Padugupadu, Kovur (Md), SPSR Nellore District.

Name of political party : Independent

Name of Election : 2024 - General Election

Name of Constituency : 121 - Sullurupet Assembly (Sc) Constituency

I, Nidigunta Aruna a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending Criminal Cases

| Sl. No. | Name of Court | Case No and dated | Status of Case(s) | Section(s) of Acts concerned and brief description of offence(s) |
|---|---|---|---|---|
| 1 | A.J.M.F.C: Kovur | Cr.No.300/2020 | For Charge Sheet | 353, 384 of IPC |
| 2 | A.J.M.F.C: Kovur | Cr.No.230/2023 | For Enquiry | 143,448,427,379,506,R/W149 IPC |

**Sd/- Nidigunta Aruna**

2024 - General Election

121- Sullurupet Assembly(Sc) Constituency

# వైకాపాలో చక్రాలఉష చేరిక



.శ్రీకాళహస్తి, మే 3 ప్రభాతవార్త

తెలుగుదేశంపార్టీ తిరుపతిపార్లమెంటు మహిళా అధ్యక్షురాలు చక్రాల. ఉష తెలుగుదేశంపార్టీకి రాజీనామా చేసినవిషయం విదితమే. ఈనేపథ్యంలో శుక్రవా రం ఎంఎల్ఏ బియ్యపుమధుసూధనరెడ్డి సమక్షంలో వైకాపా తీర్థం పుచ్చుకు న్నారు. శుక్రవారం సామాను శ్రీధర్‌రెడ్డి, కాసరం బాలాజీల సారధ్యంలో భారీ ర్యాలీగా వెళ్ళి వైఎస్‌ఆర్‌కాంగ్రెస్‌లో చేరిన చక్రాల.ఉష, భర్త మహేష్, కుమారులకు ఎంఎల్ఏ పార్టీకండువా కప్పి సాదరంగాఆహ్వానించారు. ఈసందర్భంగా చక్రాల.ఉషమాట్లాడుతూ గత 30సంవత్సరాల్లో బొజ్జలకుటుంబాన్ని నమ్ముకున్న తనకు అను నిత్యం అవమానాలుఎదురయ్యాయన్నారు. కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్‌అంజూరుతారక శ్రీనివాసులు, గుమ్మడిబాల కృష్ణయ్య,బ్రహ్మహేమ భూషణ్‌రెడ్డి, ఉన్నంవాసుదేవ నాయుడు, కూనాటి రమణయ్యయాదవ్, వక్స్‌బోర్డు ఛైర్మన్ సిరాజ్‌బాషా, పగడాలరాజు,మున్సిపల్ మాజీ వైస్‌ఛైర్మన్ చిట్టివేలు జయగోపాల్, బుజ్జిరెడ్డి, నందమెడికల్స్‌అధినేత నంద, ఫతాన్‌ఫరీద్, గోరా, రఫీ, అమాన్, పులిరామచంద్రయ్య,శంకరయ్య, శ్రీహరి, సురేష్, జనార్ధన్‌నాయుడు, వడ్లతాంగల్ బాలాజీ, సుబ్బారాయుడు, పిఎంచంద్ర, శ్రీను, గఫూర్, రామచంద్ర, కంచిగురవయ్య, చందమామలకోటయ్య, చుక్కలకిరణ్, సుమతి, సాగిరాబీ, షర్మిల,ఠాగూర్, ప్రమీల, వనజమ్మ పద్మజ, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతి డివిజన్

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో 11 మంది ముద్దాయిలకు జరిమానా

తిరుపతి క్రైం, మే 3, ప్రభాతవార్త

తిరుపతి సిటీ పరిధిలో ట్రాఫిక్ పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులను కండక్ట్ చేసిన వారిని 11 మంది ముద్దాయిలును నాలుగవ అడ్డల్ జ్యూడిషల్ మేజిస్ట్రేట్ ఒకటవ క్లాస్ తిరుపతి కోర్ట్‌లో హాజరు పెట్టారు. జడ్జి అయిన గ్రంధి శ్రీనివాస్ ఒక్కొక్కరికి 10,000 చొప్పునా మొత్తం 11 మందికి 110000 జరిమానాగా, అధిక మెతాదులో మద్యం సేవించిన జీప్ డ్రైవర్ షేఖ్ ఖాధర్ భాషా (50) తండ్రి షేక్ హిమాం సాహెబ్, మామందూరు రేణిగుంట మండలంకు చెందిన వారికి రెండు రోజులు జైలు శిక్షగా తీర్పు చెఎప్పారు. డి. రవి (29), డి. చిరంజీవి మంగళాపూర్ నెల్లూరు అను వారిని కోర్టు క్లోజింగ్ టైం సూర్యాస్తమయం వరకు పబ్లిక్ కోర్టు నందు ముద్దాయిలు నిలబడు ప్రదేశంలో నిలుచునే ఉండాలని తీర్పు చెప్పారు. అలాగే రోడ్డుపై ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తున్న చిరువ్యాపారులను టిఎన్ యాక్ట్ కింద కేసెస్ పెట్టి 3 వ జఫ్సీమ్ కోర్టులో పెట్టగా, వారికీ రెండు వందల జరిమానా ఒక్కొక్కరికి విధించారని ట్రాఫిక్ డీఎస్పీ రమణ కుమార్ తెలిపారు.

## విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి

రామచంద్రాపురం, మే 3 ప్రభాతవార్త:



తాటిమాకుల కండ్రిగ గ్రామానికి చెందిన మహేష్ బాబు (49) శుక్రవారం విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందాడు. స్థానికల వివరాల మేరకు.. మహేష్ బాబు తన వ్యవసాయ పొలం వద్ద బోరు మోటారు మరమత్తులకు గురికావడంతో బోరుబావిలో నుండి ఇనుప పైపులు బయటకు తీస్తున్న క్రమంలో బరువైన పైపు విద్యుత్ తీగపై వాలడంతో షాక్‌కు గురయ్యాడు. దీంతో కుటుంబ సభ్యులు హుటాహుటిన కుప్పం బాదూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. పరిస్థితి విషమించడంతో తిరుపతి రుయాకు తరలించే క్రమంలో ప్రాణాలు కోల్పోయాడు. ఆసుపత్రిలో వైద్యులు పరీక్షించి మహేష్‌బాబు అప్పటికే మరణించినట్లు ధృవీకరించారు. దీంతో బాధితకుటుంబ సభ్యులు బోరున విల పించారు. దీంతో గ్రామంలో విషాధఛాయలు అలుముకున్నాయి.

## టెన్త్ విద్యార్థులకు ఐటిఐటిఎస్‌పై శిక్షణ

ఓకేషనల్ ఉపాధ్యాయుడు రియాజ్

చంద్రగిరి, మే 3 ప్రభాతవార్త:



పదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థులకు ఐటి/ఐటిఎస్ తాత్కాలిక కోర్సులో 12 రోజుల శిక్షణ ఇవ్వడం జరిగిందని ఒకేషనల్ ఉపాధ్యాయుడు రియాజ్ తెలిపారు. స్థానిక ప్రభుత్వ ఉన్నతపాఠశాలలో పదిపాసైన విద్యార్థులకు ఒకేషనల్ ఎడ్యు కేషన్‌లోభాగంగాప్రభుత్వసహకారంతోఐటి/ఐటిఎస్‌పైఇంటర్న్‌షిప్ నిర్వహించారు. ఆ మేరకు శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులకు శుక్రవారం పాఠశాల హెచ్‌ఎం విజయ ఆధ్వర్యంలో జిసిడిఓ పుష్ప ఒరుగొండ, ఒకేషనల్ ఎడ్యుకేటర్ జయంత్ కుమార్ విద్యార్థులకు సర్టిఫికెట్స్ ప్రదానం చేశారు.

## ఉద్యోగ నైపుణ్యాలపై శిక్షణ

తిరుపతిరూరల్, మే 3 ప్రభాతవార్త:



మీ కేరీర్‌లో మీరు స్థిరపడాలన్నా...కార్పొరేట్ కంపెనీలలో మీరు ఉద్యోగ సాధన చేయాలన్నా ముఖ్యంగా మీకు కావాల్సింది తార్కిక ఆలోచన (లాజిక్)తో కూడిన పరిజ్ఞానం, సాఫ్ట్‌వేర్ పరిశ్రమలో మీరు ఒడిదుడుకులు తట్టుకుని పైకి ఎదగాలంటే విద్యార్థులకు నైపుణ్యం అవసరమని కౌటిల్య కంపెనీ డైరెక్టర్ శ్రీధర్ తెలిపారు. శుక్రవారంశ్రీవేంకటేశ్వరకాలేజ్‌ఆఫ్‌ఇంజనీరింగ్)లో కౌటిల్య ఇన్‌స్టిట్యూట్ కంపెనీచే 'ఎంప్లోయబిలిటి స్కిల్స్, కేరీర్‌అవేర్‌నెస్‌అనే అంశాలపై బి.టెక్. తృతీ య సంవత్సరవిద్యార్థులకు సెమినార్ నిర్వహించారు. ఇంజనీరింగ్ పూర్తయిన విద్యార్థులకు వృత్తిరంగంలో స్థిరపడటానికి సాంకేతిక నైపుణ్యాలతో పాటు కమ్యూనికేషన్(భావవ్యక్తీకరణ),టీమ్‌వర్క్(బృందనైపుణ్యాలు)సమస్య- పరిష్కా రం, (ప్రాబ్లెమ్ సాల్వింగ్) వంటి మృధువైన నైపుణ్యాలు (సాఫ్ట్ స్కిల్స్) ప్రముఖ పాత్ర పోషిస్తాయని ఎస్‌విసిఈ ప్రిన్సిపల్ డాక్టర్ సుధాకర్‌రెడ్డి తెలిపారు. ప్లేస్‌మెంట్ ఆఫీసర్ ఎస్.సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు జీవితంలో క్రమశిక్షణతో పాటు 'సమయపాలన' అనేది చాలా ముఖ్యమన్నారు. ఈ శిక్షణా కార్యక్రమంలో పేస్‌మెంట్ కో-ఆర్డినేటర్ టి.సంతోష్‌కుమార్‌రెడ్డి, కౌటిల్య కంపెనీ మేనేజర్ ఎస్.ఎస్.రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఓటు విలువ తెలుసుకుని ప్రతిఒక్కరూ ఓటు వేయండి

ముస్లింలకు మత గురువుల పిలుపు

శ్రీకాళహస్తి,మే 3 ప్రభాతవార్త



ప్రతి ముస్లిం ఓటువిలువను తెలుసుకుని ఓటు వేయాలని శుక్రవారం మసీదుల్లో మతగురువులుపిలుపునిచ్చారు. ముస్లింమతపెద్దల ఆదేశాలతో మైనారిటి ముస్లింలు ప్రతి ఒక్కరూఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. 2014, 2019లో మైనారిటి ముస్లింలు ఓటు నమోదు కూడా చేసుకోలేదన్నారు. జనాభా లో కేవలం 50శాతం మంది మాత్రమే తమ ఓటను నమోదు చేసుకున్నారని అందులో కేవలం 50శాతంమంది మాత్రమే తమ ఓటు హక్కును వినియోగించుకున్నారన్నారు. జామియా మస్‌జిద్‌లో హాఫీజే ఖుర్ ఆన్ రేహాన్ సాహెబ్ ఆలోచనాత్మకంగా ప్రసంగించారు. దివ్యఖుర్‌ఆన్‌లోని హదీసుల్లోనే పాలకుడు దయాళువుగా ఉండాలని,సచ్ఛీలుడుగా ఉండాలనిఅలాంటి నాయకుని ఎన్నుకోవాల్సిన అవసరాన్ని గురించి వివరించారన్నారు. మనం మన ఓటు విలువను తెలుసుకోకుంటేఅధికారపీఠంపైకూర్చొనేవారిదుశ్చర్యలకుమనం కూడాబాధ్యులమౌతామని వివరించారు. అలాంటి పరిస్థితికి అవకాశం లేకుండా ప్రతి మైనారిటి ముస్లిం తమ ఓటుహక్కును వినియోగించుకోవాలన్నారు..కాబట్టిప్రతిఒక్కరుఆలోచించాలన్నారు.

## టిడిపిలో మాజీ సర్పంచ్‌ల చేరిక

రామచంద్రాపురం, మే 3 ప్రభాతవార్త:



కొత్త వేపకుప్పంకు చెందిన మాజీ సర్పంచ్‌లు కుమ్మరి శంకరయ్య, చీనేపల్లి రామభద్రయ్య తమ అనుచరులతో కలసి శుక్రవారం టిడిపిలో చేరారు. ఈ సందర్భంగా టిడిపి చంద్రగిరి అభ్యర్థి పులివర్తి నాని వారిని సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. చీనేపల్లి ఆది ఆంధ్రవాడకు చెందిన నీలవర్ణం, గంగముని, ఢిల్లీ, విమల,కాంతమ్మ,వినాయకమ్మ, శ్యామల, బుజ్జమ్మ, మునిలక్ష్మి, నాగార్జున్, కళ్యాణ్, విక్కీ,తదితరులకు టిడిపి కండువాలను మెడలోవేసి పార్టీలోకి ఆహ్వా నించారు. ఈకార్యక్రమంలో ఆరిలీలామోహన్,తాతిరెడ్డి వెంకటేష్ రెడ్డి, టి.చిరంజీవిరెడ్డి, కె.సోమశేఖర్ శెట్టి, మండల ఎస్సీ సెల్ నాయకుడు రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ సిబ్బంది కేంద్రాలకు వెళ్లి ఓటెయ్యాలి

నగరి, మే 3 ప్రభాతవార్త:

ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకోవాలని రిటర్నింగ్ అధికారి వెంకటరెడ్డి తెలిపారు. ఈ మేరకు ఎన్నికల కమిషన్ ఇచ్చిన గడువు మే 5, 6 తేదీల్లో పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియలను సజావుగా పూర్తి చేయాలన్నారు. పుత్తూరు నగరపాలక సంస్థ జడ్పీ ఉన్నత పాఠ శాల(బాలికల), పుత్తూరులోపోస్టల్ బ్యాలెట్ ప్రక్రియలను సమర్థవంతంగా పూర్తి చేసేందుకు విధులను కేటాయించిన ఉద్యోగులకు శిక్షణ, అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్‌ను జడ్పీ ఉన్నత పాఠశాల(బాలికల)పుత్తూరులో ఏర్పాటుచేశామన్నారు. 5న పీవో, ఏపీవో, ఓపీవో, ఎన్నికల విధుల్లో ఉన్నఇతర ఉద్యోగులు, 6నపోలీసు సిబ్బంది, డ్రైవర్లు, కండక్టర్లు, 33 విభాగాల అత్యవసర సేవల్లో ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగులు ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన కోరారు.

## ఈ మృతదేహాలు ఎవరివో?

శ్రీకాళహస్తి, మే 3 ప్రభాతవార్త



గత నెల 29వతేదీన ఓ వ్యక్తి ఆర్టీసి బస్టాండు వద్ద పడిపోయి ఉండగా గుర్తించిన స్థానికులు 108కు సమాచారం అందించడంతో ఏరియా ఆస్పత్రికి తరలించారు. ఇక్కడచికిత్సనిమిత్తం తిరుపతిరూయాకు తరలించారు. ఇక్కడ చికిత్స పొందుతూ మృతిచెందాడు. కాగాపసుపుచీర, పసుపుజాకెట్టుధరించిన ఓవృద్ధురాలు(55) ధర్మరా జులస్వామి ఆలయం వద్ద ఓబిల్డింగ్ బ్యాక్‌సైడ్ మృతిచెంది ఉండడం గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు.

## కల్యాణవేంకన్న సన్నిధిలో భాష్యకారుల ఉత్సవాలు ప్రారంభం



నారాయణవనం, మే 3 ప్రభాతవార్త :

నారాయణవనంలోని కల్యాణవెంకటేశ్వరుని ఆలయంలో వెలసిన భాష్యకారుల ఉత్సవాలు శుక్రవారం నుంచి ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ ఉత్సవాలు 10 రోజుల పాటుజరుగుతుందని టిటిడిఅధికారినాగరాజుతెలిపారు. అంతకు ముందు అమ్మవారిని,స్వామివారినిసుప్రభాతసేవలతో మేల్కొలిపి, శుద్ధి, పుణ్యవచనం, తతగంట,అర్చన,బలి, తోమాలసేవ, నిత్యకైంకర్య పూజ కార్యక్రమాల అనంతరం పాలు, పెరుగు, నెయ్యి వంటి సుగంధద్రవ్యాలతో అభిషేకించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని టెంకాయ హారతులు, నైవేద్యం సమర్పించుకున్నారు.

## టీడీపీలో మాజీ సర్పంచ్ చేరిక

వడమాలపేట, మే 3 ప్రభాతవార్త:



మండలంలోని వడమాల మాజీ సర్పంచ్ గామిడి చలపతియాదవ్ వైసీపీని వీడి శుక్రవారం సైకిలెక్కారు. మండలంలోని టీడీపీ నాయకులతో పాటు తిరుపతిలోని గాలి భానుప్రకాష్ ఇంటికి వెళ్లి కలిశారు. నగరి నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గాలిభానుప్రకాష్ చలపతికిపార్టీ కండువా వేసి సాదరంగా ఆహ్వానించారు. నాయకులు నాగరాజు, దాము యాదవ్, చినబాబు, రాధాకృష్ణ పాల్గొన్నారు.

## తొట్టంబేడు, పెళ్ళకూరుల్లో ఎస్‌సివి జన్మదిన వేడుకలు

తొట్టంబేడు,ఏప్రిల్ 3 ప్రభాతవార్త



శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే ఎస్‌సివి నాయుడుజన్మదిన సందర్భంగా తొట్టంబేడు మండలంలోని తంగేళ్ళపాళెం, పెళ్ళకూరుమండలంలో శుక్రవారం అభిమానులు భారీఎత్తున సంబరాలు ఏర్పాటు చేసారు. ఆయన స్వగ్రామానికి చెందిన సింగిల్ విండోఅధ్యక్షులు మోహన్‌కిషోర్‌సారధ్యంలో కేక్‌కత్తరించారు. పెళ్ళకూరు మండలం లో నాయకుడు కృష్ణయ్య ఆధ్వర్యంలోఎస్‌సివిని పూల మాలలతో ముంచెత్తారు. ఇక్కడ కార్యక్రమాల్లో సూళూరుపేట అభ్యర్థి విజయశ్రీ,నెలవల సుబ్రమణ్యం, పరసారత్నం,మండలపార్టీఅధ్యక్షుడుకృష్ణాయాదవ్,మధునాయుడు,రమేష్ నాయు డు,రాజారెడ్డి, ప్రసాద్ ఒడ్డి, ప్రసాద్‌నాయుడు,సుబ్రమణ్యంరెడ్డి,మురళిరెడ్డి, శాఖ మూరి కృష్ణమనాయుడు, పి.శ్రీనివాసులు నాయుడు తదితరులు హాజరై సామాజిక కార్యక్రమాలునిర్వహించారు. తొట్టంబేడు మండలంనుంచిమండల పార్టీ అధ్యక్షుడు గాలిమురళీనాయుడు,హరిబాబు,గోగినేనిభాస్కర్‌నాయుడు పాల్గొన్నారు.

## బిసిల సంక్షేమం మా ప్రభుత్వంతోనే సాధ్యం : ఎమ్మెల్సీ సిపాయి

పుత్తూరురూరల్, మే 3 ప్రభాతవార్త:



బిసిల సంక్షేమం తమ ప్రభుత్వంతోనే సాధ్యమని ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం అన్నారు. శుక్రవారం పుత్తూరులో ఆయన ఆధ్వర్యంలో జరిగిన వన్నెకుల క్షత్రియసమావేశంలో మంత్రి రోజాతో కలసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా రోజా,సిపాయి సుబ్రమణ్యంలు మాట్లాడుతూ రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి గురించి తెలుసుకోవాలంటే జగనన్న ఐదు సంవత్సరాల పరిపాలనను చంద్రబాబు గతఐదు సంవత్సరాల పాలనతో పోల్చితే సరిపోతుందన్నారు. నగరి నియోజకవర్గంలో 35 సంవత్సరాలు టీడీపీ, కాంగ్రెస్ ఎమ్మెల్యేలుగా ఉన్న వారు కూడా చేయలేని అనేకకార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. సమావేశంలో ప్రజా ప్రతినిధులు, వైసీపీనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముత్యాలమ్మ తిరుణాళ్ళలో మంత్రి రోజా

నగరి, మే 3 ప్రభాతవార్త:



నగరి రూరల్ మండలం తడుకుపేటలో తడుకు ముత్యాలమ్మ తిరుణాళ్ళలో శుక్ర వారం మంత్రి రోజా పాల్గొన్నారు. తిరుణాళ్ళను పురస్కరించుకుని నిర్వాహకులు మంత్రికి ఘన స్వాగతం పలికారు. ఆలయ పూజారులు తడుకు ముత్యాలమ్మకు విశేష పూజలు నిర్వహించి మంత్రిని ఆశీర్వదించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కూటమిని గెలిపించుకుంటాం



13న జరిగే ఎన్నికల్లో టిడిపి,జనసేన,బిజెపి బలపరిచిన కూటమి అభ్యర్థిని గెలిపించుకుందామని టిడిపి రాష్ట్రకార్యదర్శి వి.పుష్పావతి యాదవ్ అన్నారు. శుక్రవారం 33వ డివిజన్‌లో ఆమె విస్తృతంగా ప్రచారం చేశారు.

ప్రభాతవార్త-తిరుపతి

## వైసీపీకి లక్ష్మిపతిరాజు రాజీనామా

న రేపు గాలి భానుప్రకాష్ సమక్షంలో టీడీపీలో చేరిక



విజయపురం, మే 3 ప్రభాతవార్త:

రాష్ట్ర వైసీపీ రైతువిభాగం రాష్ట్ర నాయకుడు, స్టీరింగ్‌కమిటీ సభ్యులు, శ్రీహరి పురం ఎంపీటీసీలక్ష్మిపతిరాజు శుక్రవారంతిరుపతిలో వైసీపీకి రాజీనామా చేశారు. ఆయన వైసీపీ ఆవిర్భావం నుంచి జెండా పట్టుకుని పార్టీని బలోపేతం చేశామన్నారు. గ్రామ స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేస్తూ పార్టీ కోసం ఎంతో వ్యయ ప్రయాశలు చేస్తూ పార్టీని ముందుకు నడిపించానని, పార్టీలో తగిన గుర్తింపు లేకుడా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలో గ్రావెల్ క్వారీలకు అక్రమ అనుమతులు పొంది మంత్రి రోజా సోదరుల ద్వారా కోట్లు మూటకట్టుకున్నదని ఆరోపించారు. రెండవ పర్యాయం ప్రజల అభివృద్ధిని మరచి ఆదాయం చేకూర్చకోవడమే ధ్యేయంగా కృషి చేసిందన్నారు. కాగా ఆదివారం గాలి భానుప్రకాష్ సమక్షంలో జంబాడలో తమ అనుచరులతో టీడీపీ తీర్థం పుచ్చుకోనున్నారు.



## నియోజకవర్గం అభివృద్ధి

## బొజ్జలకుటుంబానికే సాధ్యం

శ్రీకాళహస్తి, మే 3 ప్రభాతవార్త

శ్రీకాళహస్తి నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే అది ఒక్క బొజ్జల కుటుంబానికే సాధ్యమని పలువురు మైనార్టీ నాయకులు పేర్కొన్నారు. 32వ వార్డు దర్గామిట్ట బాలాజీలేన్‌లోని మైనార్టీ నాయకుడు అమీర్‌మేస్త్రీ వర్గీయులు జనసేన, బిజెపి, టిడిపి ఉమ్మడి ఎంఎల్ఏ అభ్యర్థి బొజ్జలవెంకటసుధీర్‌రెడ్డి సమక్షంలో సుమారు 100మంది కుటుంబాలు టిడిపిలో చేరారు. వీరికి టిడిపి ఎంఎల్ఏ అభ్యర్థిబొజ్జలసుధీర్‌రెడ్డి పార్టీ కండువాకప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.

